




# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

## ఆదిలాబాద్

మంచిర్యాల
నిర్మల్ - కొమరం భీం
ఆసిఫాబాద్

గురువారం 22 మే 2025 పేజీలు 05


భూసమస్యల దరఖాస్తుల పరిష్కార ప్రక్రియను

## త్వరితగతిన పూర్తి చేయాలి



**- జిల్లా కలెక్టర్ అభిలాష నవ్**

**నిర్మల్ ప్రతినిధి,మే21,సూర్య మేజర్ న్యూస్ :** రెవెన్యూ సదస్సులలో వచ్చిన భూసమస్యల దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అభిలాషఅభినవ్ అధికారులను ఆదేశించారు. మిగితా..2లో

భూభారతి చట్టం- 2025 ద్వారా

## భూ సమస్యల పరిష్కారం

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల ప్రతినిధి (భీమారం),21మే,సూర్య మేజర్ న్యూస్ :**

భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి నూతన ఆర్.ఓ.ఆర్. చట్టం- 2025 ద్వారా భూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని భీమారం మండల కేంద్రంలోని మండల తహసిల్దార్ కార్యాలయాన్ని తహసిల్దార్ సదానందం, ప్రత్యేక తహసిల్దార్ వనజారెడ్డి లతో కలిసి భూ సమస్యల దరఖాస్తుల ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి అర్జీదారుల నుండి భూసమస్యల సంబంధించిన దరఖాస్తులు స్వీకరించి పరిష్కార దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ( మిగితా..2లో )

జిల్లాలో అభివృద్ధి పనులను త్వరగా

## పూర్తి చేయాలి

**- జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే**



**ఆదిలాబాద్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**

జిల్లాలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)దీపక్ తివారితో కలిసి పంచాయతీరాజ్,రోడ్లు భవనాలు, మిషన్ భగీరథ, గృహ నిర్మాణ,గిరిజన సంక్షేమ శాఖల ఇంజనీరింగ్ అధికారులతో ప్రభుత్వ అభివృద్ధి పనుల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు దృష్టి సారించాలని తెలిపారు.వర్షాకాలం ప్రారంభమయ్యేలోగా పనులను వేగవంతం చేసి పూర్తిచేయాలని తెలిపారు. (మిగితా..2లో)

## ఉపాధి పనులను పరిశీలించిన

**కలెక్టర్ రాజర్షి షా**

**ఆదిలాబాద్ మే 21, సూర్య మేజర్ న్యూస్ :**

అదిలాబాద్ రూరల్ లోని కచికంటి, చిట్యాల బోరిలలో గ్రామాలలో బుధవారం జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఉపాధి హామీ పనుల తీరును పరిశీలించారు.చిట్యాల బోరి గ్రామం నుండి ఉపాదిపనులు చేస్తున్న ఫారెస్ట్ లోకి రెండు కీలో మీటర్లు బైక్ మీద వెళ్లారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ కూలీల సంఖ్య ఎంత, ఉదయం ఎన్ని గంటలకు వస్తున్నారు, చేపడుతున్న పనులు ఎప్పటి నుండి చేస్తున్నారు,



రహదారుల నిర్మాణాల కొలతలు, తదితర కూలీలతో మాట్లాడి, పనుల నాణ్యతను పరిశీలించి పనుల నాణ్యతను మెరుగుపరచాలని అన్నారు.ఉపాధి హామీ పనులు సక్రమంగా జరగడం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో నిరుద్యోగం తగ్గుతుందని, ప్రజల జీవనోపాధి మెరుగుపడుతుందన్నారు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా జరుగుతున్న పనులను పనిప్రదేశంలో పని చేసే వారి పేర్లనే మస్టర్లలో హాజరు వేసేలా మేట్‌లు చూడాలని పేర్కొన్నారు.గ్రామ పంచాయతీ పరిధిలోని ఏర్పాటు చేసిన నర్సరీని పరిశీలించి నర్సరీలో నాటిన మొక్కలకు ఉదయం, సాయంత్రం నీళ్లు పోసి, మొక్కలను సంరక్షించాలని సూచించారు. సాధ్యమైనంతా తొందరగా మొక్కలు నాటేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు.కచికంటి లోని అంగన్వాడి కేంద్రంలో నిర్మిస్తున్న టాయిలెట్స్ నిర్మాణ పనులు పరిశీలించి,గ్రామం లో ఓ ఇంట్లో వ్యక్తిగత ఇంకుడు గుంతల నిర్మాణ పనులు పరిశీలించారు. ఇంకుడు గుంతలు నిర్మించడం వల్ల భూగర్భ జలలు పెరుగుతాయని బోర్లు ఎండిపోకుండ, వర్షపు నీరు వృధా కాకుండా ఉంటయని,ప్రతి ఇంట్లో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. అనంతరం యాపల్ గూడ లోని రామాలయం ఆవరణలో నిర్మించిన కమ్యూనిటీ టాయిలెట్ ను పరిశీలించారు. డి ఆర్ డి ఓ రవిందర్, ఎంపిడిఓ నాగేశ్వర్ రావు, సిబ్బంది, తదితరులు ఉన్నారు.



ప్రధానోపాధ్యాయుడు పాఠశాల

## ప్రగతికి రథసారథి

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల,మే21,సూర్య మేజర్ న్యూస్ :**



పాఠశాల ప్రగతికి ప్రధానోపాధ్యాయులు రథసారధి వంటి వారని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న 2వ విడత వేసవి శిక్షణలో భాగంగా జిల్లా కేంద్రంలోని గర్మిళ్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కొనసాగుతున్న కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సమాజ మార్పులో విద్యావ్యవస్థ కీలక పాత్ర పోషిస్తుందని, ప్రధానోపాధ్యాయులు రథసారథి వంటి వారని అన్నారు. అందుబాటులో ఉన్న వనరులను సద్వినియోగం చేసుకుంటూ విద్యార్థులకు నాణ్యమైన గుణాత్మక విద్యను అందించేలా ఉపాధ్యాయులను సమన్వయం చేస్తారని, విద్యార్థులు అన్ని రంగాలలో రాణించే విధంగా తీర్చిదిద్దుతారని అన్నారు. ఈ నెల 20 నుండి 24వ తేదీ వరకు ఉపాధ్యాయులకు 2వ విడత వేసవి శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. దేశ భవిష్యత్తు తరగతి గదిలో నిర్మితమవుతుందని, ఉపాధ్యాయులు బాధ్యతగా విద్యార్థులను తీర్చిదిద్ది దేశానికి మంచి పౌరులను అందించాలని అన్నారు. ప్రధానోపాధ్యాయులు సమాజంతో సత్సంబంధాలు కలిగి, విద్యార్థులకు విలువలు అందించి ఆచరించడం నేర్పిస్తారని,సమాజానికి దిక్సూచిగా



వ్యవహరించాలని అన్నారు.ప్రధానోపాధ్యాయులు పాఠశాలలో అమలయ్యే అన్ని విషయాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, శిక్షణలో అందించే అంశాలను పాఠశాలలలో అమలు చేసే విధంగా ప్రణాళిక రూపొందించుకోవాలని తెలిపారు. వచ్చే విద్యా సంవత్సరంలో విద్యారంగంపై మరింత పర్యవేక్షణ పెరుగుతుందని, విద్యార్థులకు ఉపయోగపడే కార్యక్రమాలు నిర్వహించ బడతాయని,వాటిని విజయవంతం చేసే బాధ్యత ప్రధానోపాధ్యాయులదేనని అన్నారు.ఈ కార్యక్రమంలో శిక్షణ కేంద్రం ఇంచార్జ్ సమన్వయకర్త సత్యనారాయణమూర్తి, రిసోర్స్ పర్సన్లు, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు, ఆదర్శ పాఠశాల,టి.ఎస్.ఆర్.ఎస్. ప్రిన్సిపాళ్ళు, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం, యు.ఆర్.ఎస్.ప్రత్యేక అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 28వ తేదీ వరకు ప్రత్యేక వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం

**- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. సీతారాం**



**ఆసిఫాబాద్ ప్రతినిధి, సూర్య మేజర్ న్యూస్ :**

జిల్లాలో ఈ నెల 28వ తేదీ వరకు ప్రత్యేక వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. సీతారాం అన్నారు. జిల్లాలో బుధవారం ప్రారంభమైన వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని ఆసిఫాబాద్ మండలం అడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అంకుశాపూర్ ఉపకేంద్రం తెలిగూడలో ఏర్పాటుచేసిన వ్యాధి నిరోధక కేంద్రంలో టీకాల కార్యక్రమాన్ని వ్యాధి నిరోధక నోడల్ అధికారి సంపత్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ జిల్లాలో చేపట్టిన వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని, టీకా అవసరం ఉన్న ప్రతి ఒక్కరికి అందించే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప పారామెడికల్ అధికారి శ్యాంలాల్, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భూభారతి చట్టం- 2025 ద్వారా భూ సమస్యల పరిష్కారం

### - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మొదటి పేజీ తరువాయి...**

నూతన చట్టంలో రికార్డులలో తప్పుల సవరణకు అవకాశం కల్పించడం జరిగిందని, రిజిస్ట్రేషన్, ముటేషన్ చేసేందుకు ముందు భూముల వివరాలు పూర్తి స్థాయిలో సర్వే చేసి, మ్యాప్ తయారు చేయడం జరుగుతుందని, పెండింగ్ సాదా బైనామా దరఖాస్తులను పరిష్కరించడం జరుగుతుందని, వారసత్వంగా వచ్చిన భూములకు విరాసత్ చేసే ముందు నిర్ణీత కాలంలో సమగ్ర విచారణ చేయడం, సంబంధిత వారసులకు నోటీసులు జారీ చేయడం జరుగుతుందని తెలిపారు. పాసు పుస్తకాలలో భూమి పటం, భూ సమస్యల పరిష్కారానికి అప్పీల్ వ్యవస్థ ఏర్పాటు చేయడం జరిగిందని, భూధార్ కార్డుల జారీ, ఇంటి స్థలాలకు, ఆబాది, వ్యవసాయేతర భూములకు హక్కుల రికార్డు, రైతులకు ఉచిత న్యాయ సహాయం, గ్రామ రెవెన్యూ రికార్డుల నిర్వహణతో పాటు మోసపూరితంగా హక్కుల రికార్డులు మార్చి ప్రభుత్వం, భూదాన్, అసైన్డ్,



దేవాదాయ, వక్ఫ్ భూములకు పట్టాలు పొందితే రద్దు చేసే అవకాశం వంటి అంశాలను పొందు పర్చడం జరిగిందని తెలిపారు. దరఖాస్తుతో పాటు రిజిస్టర్డ్ దస్తావేజులు, రెవెన్యూ రికార్డులు జతపరిచినట్లయితే పరిష్కరించేందుకు మరింత అవకాశం ఉంటుందని తెలిపారు. దరఖాస్తుదారుల నుండి దరఖాస్తు స్వీకరించిన సమయంలో రశీదు జారీ చేయడంతో పాటు వివరాలను ఆన్లైన్లో అప్లోడ్ చేస్తామని తెలిపారు. మండల కేంద్రంలో కొనసాగుతున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. వైద్య రంగానికి ప్రాధాన్యత నిస్తూ మరింత అభివృద్ధి చేసి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ క్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని, ఈ ఆసుపత్రి ద్వారా స్థానిక ప్రజలకు వైద్య సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. అనంతరం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. ధాన్యం విక్రయించేందుకు కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా త్రాగునీరు, నీడ, ఓ.ఆర్.ఎస్. సౌకర్యాలు కల్పించాలని, గోనె సంచులు, టార్పాలిన్లను అందుబాటులో ఉంచాలని తెలిపారు. తాలు, మట్టి గడ్డలు, తేమశాతం, నిబంధనల ప్రకారం రైతులు నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చే విధంగా రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. ధాన్యం విక్రయించిన రైతులకు రసీదులు జారీ చేయాలని, సంబంధిత రైతులు, ధాన్యం వివరాలను ట్యాబ్ లలో నమోదు చేసి రైతుల ఖాతాలలో త్వరగా నగదు జమ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

---

### భూసమస్యల దరఖాస్తుల పరిష్కార ప్రక్రియను

## త్వరితగతిన పూర్తి చేయాలి

### - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**మొదటి పేజీ తరువాయి...**

భూభారతి చట్టాన్ని పైలట్ ప్రాజెక్టుగా అమలు చేస్తున్న కుంటాల మండలంలో నిర్వహించిన గ్రామ రెవెన్యూ సదస్సులు విజయవంతంగా ముగియడంతో బుధవారం కలెక్టర్ కుంటాల తహసీల్దార్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. మండలంలోని 16 రెవెన్యూ గ్రామాల్లో నిర్వహించిన రెవెన్యూ సదస్సుల ద్వారా మొత్తం 667 భూ సంబంధిత దరఖాస్తులు స్వీకరించినట్లు కలెక్టర్ వెల్లడించారు.



మిస్సింగ్ సర్వే నంబర్లు, సాధాబైదామా, పేరు, చిరునామా మార్పులు, తప్పుల సవరణలు, మ్యూటేషన్ వంటి సమస్యలు తదితర అంశాలపై వచ్చిన దరఖాస్తులపై అధికారులు వివరాలను కలెక్టర్‌కు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భూ సమస్యల పరిష్కారం కోసం దరఖాస్తుదారులకు నోటీసులు జారీ చేసి, ఇరు పక్షాల సమక్షంలో పారదర్శక విచారణ జరిపి సమస్యలు పరిష్కరించాలని సూచించారు. ప్రజల భూములకు సంబంధించిన సమస్యలను వేగంగా పరిష్కరించేందుకు రేపటి నుంచే చర్యలు చేపట్టాలని, దరఖాస్తుదారులను ఇయరింగ్‌కు పిలిపించి, రోజువారీగా పరిష్కరించిన దరఖాస్తుల వివరాలను నివేదిక రూపంలో సమర్పించాలని ఆదేశించారు. పారదర్శకంగా, ప్రభుత్వ నిబంధనల ప్రకారం సేవలు అందించడంతో పాటు, ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న భూభారతి చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాల్సిన బాధ్యత రెవెన్యూ అధికారులపై ఉందని కలెక్టర్ తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఆర్డీఓ కోమల్ రెడ్డి, తహసీల్దార్లు కమల్ సింగ్, ప్రవీణ్ కుమార్, ఏజాజ్ అహ్మద్, రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

---

### బెల్లంపల్లి 28వ వార్డులో మిషన్ భగీరథ పైపు లైన్

## వెంటనే పునరుద్ధరించాలి

### - బెల్లంపల్లిలోని పార్కులలో సదుపాయాలు కల్పించాలి

### - మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ కు వినతి పత్రం అందజేసిన ఎంసిపిఐయు పార్టీ నాయకులు

**బెల్లంపల్లి, మే 21, సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లి మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ శ్రీనివాస్‌కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం ఎంసీపీఐయు పార్టీ జిల్లా సహాయ




కార్యదర్శి పసులేటి వెంకటేష్ మాట్లాడుతూ బెల్లంపల్లిలోని 28వ వార్డులో మిషన్ భగీరథ పైప్లైన్ సగంలోనే ఆపివేయడం వలన ప్రజలకు ఇబ్బందిగ మారిందని, పైప్ లైన్ కోసం ఇష్టం వచ్చినట్టుగా తవ్వి అట్లనే వదిలిపెట్టడం పెట్టడం వల్ల చిన్నపిల్లలు ముసలివారు బండరాళ్లు తట్టుకొని కిందపడి చాలామందికిగాయాలపాలైనారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి 28 వార్డులో మిషన్ భగీరథ పైప్ లైన్ ను పునరుద్ధరించాలని, అదేవిధంగా బెల్లంపల్లి లో ఉన్న పార్కులలో సౌకర్యాలు లేక ఆట వస్తువులు విరిగిపోయి పిల్లలు మొబైల్ బాధనుండి విముక్తి పొందాలని పార్కు తీసుకువస్తే అక్కడ సౌకర్యాలు లేక చిన్నపిల్లలు, ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి బెల్లంపల్లిలోని 28వ వార్డులో మిషన్ భగీరథ పైప్ లైన్ ను పునరుద్ధరించి, బెల్లంపల్లి పార్కులలో సౌకర్యాలు కల్పించాలని, లేనియెడల ఎంసీపీఐయు పార్టీ ఆధ్వర్యంలో తగు ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరిస్తున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంసిపిఐయు పార్టీ పట్టణ కార్యదర్శి ఆరేపల్లి రమేష్ పాల్గొన్నారు.

---

## విధుల్లో నిర్లక్ష్యం

### - జన్నారం డిఆర్ఓ సస్పెన్షన్



**జన్నారం,సూర్య మేజర్ న్యూస్ :**

విధుల్లో నిర్లక్ష్యం వహించారనే అభియోగంతో జన్నారం డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ తిరుపతిని బుధవారం సస్పెన్షన్ చేస్తూ కాళేశ్వరం జోన్ సిసిఎఫ్ ప్రభాకర్ ఉత్తర్వులు జారీ చేశారు. జన్నారం బీట్ లోని గడ్డం గూడ లో గిరిజనులు అక్రమంగా అటవీ భూమిలో గుడిసెలు వేసుకుని నివాసం ఉంటున్నారు. గత కొన్ని నెలల క్రితం పోలీసులు అటవీ అధికారులు ముకుమ్మడిగా దాడులు చేసి రాత్రి వేళలో వేసుకున్న గుడిసెలను తొలగించిన విషయం విధితమే. మళ్లీ ఇటీవలే యధావిధిగా కొందరు గిరిజనులు గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్నట్లు తెలుసుకున్న మంచిర్యాల ఎఫ్ డి పి టి శాంతారామ్ అక్కడికి చేరుకొని పరిశీలించారు. ఆ గుడిసెలను కూల్చిన శాంతారామ్ స్థానిక అటవీ సిబ్బందిపై మండిపడ్డారు. ఈనెల 15న స్థానిక బీట్ ఆఫీసర్ శ్రీనివాసును సస్పెన్షన్ చేస్తూ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ తిరుపతికి మెమో జారీ చేసిన విషయం తెలిసిందే. సరిగ్గా ఐదు రోజులకు డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ తిరుపతికి సస్పెన్షన్ చేస్తూ ఉత్తర్వులు వెలువడడంతో డివిజన్ సిబ్బంది గుండెల్లో గుబులు పట్టుకుంది. ఈ విషయంలో స్థానిక రేంజ్ ఆఫీసర్ సుష్మారావును సంప్రదించగా మొన్న గుడిసెల విషయంలో బీట్ ఆఫీసర్ శ్రీనివాస్ ను అలాగే అదే కేసులో జన్నారం డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ తిరుపతిని సస్పెండ్ చేయడం జరిగిందని తెలిపారు.

---

## జిల్లాలో అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలి

### - జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**మొదటి పేజీ తరువాయి...**

అమ్మ ఆదర్శ పాఠశాలల పథకం కింద ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కొరకు చేపట్టిన పనులలో పూర్తి అయిన వాటికి నిధుల విడుదల కోసం




సంబంధిత ఇంజనీర్లు ఎం. బి. లు సమర్పించాలని, పాఠశాలలలో మౌలిక వసతులు త్రాగునీరు, భవన మరమ్మత్తులు, ప్రహరీ గోడల నిర్మాణం, మూత్రశాలలు, వంటశాలల నిర్మాణం, పెయింటింగ్ పనులను వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభంలోగా పూర్తి చేయాలని తెలిపారు. స్థానిక సంస్థలు, గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గల ప్రతి పాఠశాలకు త్రాగునీరు అందించాలని, మన ఊరు మన బడి, అమ్మ ఆదర్శ పాఠశాల పథకం క్రింద పూర్తి చేసిన పాఠశాల భవనాల పెయింటింగ్ పనులు పూర్తిచేయాలని తెలిపారు. అంగన్వాడి కేంద్రాలలో మౌలిక వసతులతో పాటు విద్యుత్ సౌకర్యం, త్రాగునీరు, మూత్రశాలల నిర్మాణాలు చేపట్టాలని, పనులు పూర్తి చేసిన వాటికి నివేదిక సమర్పించాలని తెలిపారు. రూర్బన్ పథకంలో భాగంగా సెంట్రల్ లైబ్రరీ మిగులు పనులు, అంగన్వాడి భవనాల పనులు, గ్రీనరీ, కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్ పనులు త్వరగా పూర్తిచేయాలని తెలిపారు. త్రాగునీటికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా తక్షణమే చర్యలు తీసుకోవాలని, అవసరమైన నిధులను మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. చేతిపంపులు, బోరు బావి మరమ్మత్తులు, పరికరాల కొనుగోలు, యాంకర్ల ద్వారా నీటి సరఫరా పనుల కోసం ఖర్చు చేయాలని, జిల్లాలోని ప్రతి ప్రాంతానికి త్రాగునీటిని అందించాలని, ఎస్.డి.ఎఫ్. నిధులను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. జిల్లాలో చేపట్టిన పిసి రోడ్డు పనులలో అసంపూర్తిగా ఉన్న వాటిని వెంటనే పూర్తి చేయాలని తెలిపారు. పేద ప్రజల కోసం ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా నమూనా ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేయాలని, పైలట్ గ్రామాలలో మంజూరైన ఇండ్లను లబ్ధిదారులు త్వరగా ఆ ఆర్ మెంట్ పనులు ప్రారంభించే విధంగా అవగాహన కల్పించాలని తెలిపారు. హై లెవెల్ వంతెనలలో భాగంగా అప్రోచ్ రోడ్ కొరకు చేపట్టి భూసేకరణలో భూములు కోల్పోయిన బాధితులకు రోడ్లు భవనాల శాఖ అధికారులు నష్టపరిహారం అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ రాజ్ ఈ ఈ ప్రభాకర్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి దత్తారావు, హౌసింగ్ డి ఈ వేణుగోపాల్, విద్యాశాఖ, పంచాయతీ రాజ్, రోడ్లు భవనాలు, మిషన్ భగీరథ, గిరిజన సంక్షేమ, గృహ నిర్మాణ శాఖల ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.


## ఈదురు గాలుల బీభత్సం విరిగిన ఇండ్ల రేకులు

**చింతలమానేపల్లి, మే 21 సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని కర్జవెల్లి గ్రామంలో ఈదురు గాలులతో కూడిన వర్షానికి గ్రామ నివాసి రైతు బండయ్య రెండు ఇండ్ల పైకప్పు సిమెంట్ రేకులు, బయట పందిరి రేకులు మొత్తం విరిగి ఒక్కసారిగా నేలపై చెల్లాచెదురుగా పడి ధ్వంసం కావడం జరిగింది. బుధవారం ఈదురు గాలులకు ఇండ్ల రేకులు



మొత్తం ధ్వంసం కావడంతో వర్షానికి ఇంట్లో వర్షపు నీరు ఆగి నిలువ ఉండడంతో ఉన్న సామాగ్రి మొత్తం తడిసిపోయాయని రైతు బండయ్య కుటుంబ సభ్యులు తీవ్ర దుఃఖంలో మునిగిపోయారు. రెండు ఇండ్లు అలాగే పందిరి యొక్క రేకులు, సామాగ్రి మొత్తం కలిపి దాదాపుగా లక్ష రూపాయల వరకు నష్టం వాటిల్లిందనీ, మళ్లీ వర్షం కురిస్తే వర్షంలోనే ఉండాల్సిన పరిస్థితి నెలకొందని తెలిపారు. దీనితోపాటు రౌతు పోశన్న ఇంటి రేకులు, జునుగరి నారాయణ ఇంటి రేకులు గాలి దుందుకు అక్కడక్కడ విరిగి రంధ్రాలు పడి నష్టం వాటిల్లింది. మండల, జిల్లా, పాలన అధికారులు స్పందించి ప్రభుత్వం నుండి నష్టపరిహారము వచ్చేలాగా ఆదుకోవాలని నష్టపోయిన కుటుంబ సభ్యులు కోరారు.



సూర్య
www.suryaa.com



## ఇసుక రీచ్‌లో పనిచేస్తున్న తమను అకారణంగా విధులనుంచి తొలగించి రోడ్డున పడేశారు

### - ఇసుక రీచ్ బాధితుల ఆవేదన.

**బెల్లంపల్లి, మే 21, సూర్య మేజర్ న్యూస్:** ఖర్జీ ఇసుక రీచ్‌లో ఏడేళ్లుగా సాండ్ రీచ్ అసిస్టెంట్ లుగా పనిచేస్తున్న తమను అకారణంగా విధుల నుంచి తొలగించారని బాధితులు గొర్లపల్లి అశోక్, గణపతి అంజన్న లు తెలిపారు. బుధవారం సాయంత్రం బెల్లంపల్లి ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు గోడు చెప్పుకున్నారు. ఏడేళ్లుగా ఎలాంటి అవినీతి, అక్రమాలకు పాల్పడకుండా నిజాయితీగా పనిచేస్తూ ఇసుక అక్రమ రవాణాను అడ్డుకొని ప్రభుత్వానికి లక్షలాది రూపాయల ఆదాయం తీసుకు వస్తున్నామని వారు తెలిపారు.నెన్నెల మండలానికి చెందిన నాయకుడు హరీష్ గౌడ్, కన్నెపల్లి మండలానికి చెందిన నర్సింగరావులు జిల్లా కలెక్టర్, మైనింగ్ ఏడీలకు చెప్పి రాజకీయ వత్తిడి తెచ్చి తమను అకారణంగా విధుల నుంచి తొలగించి తమను తమ కుటుంబాలను రోడ్డున పడేశారని ఆరోపించారు. గోడు చెప్పుకుందామని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయానికి వెళ్తే పీఏలు తమను ఎమ్మెల్యే గడ్డం వినోద్‌ను కలువ నీయలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే గడ్డం వినోద్, జిల్లా కలెక్టర్, మైనింగ్ ఏడీలు వెంటనే స్పందించి తమను విధుల్లోకి తీసుకోవాలని వారు కోరారు. నిరుపేద కుటుంబాలకు చెందిన తమను ఆదుకోవాలని వారు వేడుకున్నారు.




## గ్రామ పరిపాలన అధికారుల పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలి

### - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల,మే 21,సూర్య మేజర్ న్యూస్ :**

జిల్లాలో ఈనెల 25వ తేదీన జరగనున్న గ్రామ పరిపాలన అధికారుల పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావులతో కలిసి జిల్లా విద్యా, వైద్య ఆరోగ్య, అగ్నిమాపక, విద్యుత్, సమాచార శాఖల అధికారులు, మంచిర్యాల మున్సిపల్ కమిషనర్ శివాజీ, ౦ండల తహసిల్దార్ రఫతుల్లాలతో కలిసి గ్రామ పరిపాలన అధికారుల పరీక్ష నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నిర్వహించే గ్రామ పరిపాలన అధికారుల పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. ఈ నెల 25వ తేదీన





జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఉదయం 10:30 గంటల నుండి మధ్యాహ్నం 1.30 గంటల వరకు పరీక్ష నిర్వహించడం జరుగుతుందని, ఉదయం 9.30 గంటల నుండి అభ్యర్థులను పరీక్ష కేంద్రంలోనికిఅనుమతించడం జరుగుతుందని, 10 గంటలకు గేటు మూసి వేయడం జరుగుతుందని తెలిపారు. పరీక్ష నిర్వహణ కొరకు ముఖ్య పర్యవేక్షకులు, ఇన్విజిలేటర్లు, ఇతర అధికారులు అవసరమైన సిబ్బందిని నియమించడం జరిగిందని,పరీక్ష కేంద్రంలోనికి మొబైల్ ఫోన్లు అనుమతించడం జరగదని తెలిపారు. సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో ప్రశ్నపత్రాల భద్రత కొరకు స్ట్రాంగ్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని, నిబంధనల ప్రకారం తహసిల్దార్‌తో పాటు భద్రత సిబ్బందితో ప్రశ్నాపత్రాలను తరలించడం జరుగుతుందని, పరీక్ష ముగిసిన తర్వాత పూర్తి భద్రత మధ్య జవాబు పత్రాలను తరలించడం జరుగుతుందని తెలిపారు. అధికారులకు కేటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వహించి జిల్లాలో పరీక్షను ప్రశాంత వాతావరణంలోవిజయవంతంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి ఎస్. యాదయ్య, అగ్నిమాపక శాఖ అధికారి రమేష్ బాబు, విద్యుత్ శాఖ ఎస్.ఈ. రమ్యశ్రీ, కలెక్టరేట్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్, జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్ సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డుకేక్కిన ఎంపీ వర్సెస్ ఎమ్మెల్యే వార్

**మంచిర్యాల టౌన్,మే 21,సూర్య మేజర్ న్యూస్**

సహజంగా వేరు వేరు రాజకీయ పార్టీల నాయకులు గొడవ పడడం చూస్తుంటాం.కానీ ఒకే పార్టీకి చెందిన ఎంపీ,ఎమ్మెల్యేలు గొడవపడడం ప్రస్తుతం కేవలం మంచిర్యాల జిల్లా లోనే చూడగలం.జిల్లా లో కాంగ్రెస్ ఎంపీ గడం వంశీ,ఎమ్మెల్యే ప్రేంసాగర్ రావు మధ్య గొడవ చిలికి చిలికి గలివానల మారింది.గత కొంత కాలంగా మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేంసాగర్ రావు,పెద్దపెల్లి ఎంపీ గడ్డం వంశీ,చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ మధ్య మాటల యుద్ధం జరుగుతుంది.కాంగ్రెస్ లో వాక్ స్వాతంత్రం చాలా ఎక్కువ ఉంటుంది అని ప్రజల కు తెలుసు.కానీ కాంగ్రెస్ పార్టీ కే చెందిన ఎమ్మెల్యే,ఎంపి మధ్య విబేధాలు ఉండడం ఏంటి అని ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు.ఎంపీకి సరైన గుర్తింపు ఇవ్వడం లేదని,దళిత ఎంపీని అవమానిస్తున్నారని వర్గీయులు వాదిస్తున్నారు. ఎంపీ తమ నియోజకవర్గంలో పర్యటిస్తే



తమకు తెలపరా,ప్రోటోకాల్ పాటించారా అని ప్రేంసాగర్ రావు వర్గీయులు వాదిస్తున్నారు. గతం నుండే గడం కుటుంబ కు ప్రేంసాగర్ రావు కు సక్యత లేని విషయం తెలిసిందే.జిల్లా లో మంత్రి పదువల విషయంలో విరి మధ్య విబేధాలు తార స్థాయికి చేరుకున్నాయి.ప్రేంసాగర్ రావు మంచిర్యాల నియోజకవర్గం పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలకు ఎంపీ గడ్డం వంశీని ఆహ్వానిచలేదని,ప్రోటోకాల్ పాటించడం లేదని ఎంపీ వర్గీయులు తీవ్ర ఆగ్రహం తో ఉన్నారు.ఎమ్మెల్సీ ఎలక్షన్ ప్రచారంలో భాగంగా జిల్లా కేంద్రంలో సీఎం రేవంత్ రెడ్డి సభలోలోను చెన్నూరు ఎమ్మెల్యే పాలుగోనలేదు.భట్టి విక్రమార్క సభలో ప్రేంసాగర్ రావు భాహిరంగా గానే గడ్డం కుటుంబ పైన తీవ్ర స్థాయిలో ఆరోపణలు చేశారు.ఒక కుటుంబం తన గొంతు కోయాలని చూస్తుందని,తనకు మంత్రి పదవి రాకుండా అడ్డుపపడుతున్నారనిఆరోపించారు.గడ్డం కుటుంబ సభ్యులు కూడా పీఎస్ఆర్‌కు కౌంటర్ ఇస్తూ కేంద్ర మంత్రి పదవి వదులుకుని కాంగ్రెస్‌లోకి వచ్చానని అన్నారు.కాళేశ్వరం సభలో ఎంపీ ఫ్లెక్సీలో ఫోటో పెట్టలేదని వంశీ వర్గీయులు దళత ఎంపీకి అవమానం జరిగిందని పెద్దపెల్లి పార్లమెంట్ పరిధిలో పలు నిరసన కార్యక్రమాలు చేస్తున్నారు.ఈ సందర్భంగా మంచిర్యాలలో బుధవారం ఎమ్మెల్యే వర్గీయులకు,ఎంపీ వర్గీయులు రోడ్ మీదనే గొడవకు దిగారు.ఒకరి నాయకులు పై ఒకరు తీవ్రంగా ఆరోపణలు చేసుకున్నారు. పోలీస్‌లు వచ్చి రెండు గ్రూప్‌లను చెదారగొట్టవలసిన అవసరం వచ్చింది. ఇదంతా మంత్రి పదవి కోసమే అని ప్రజలు గుసగుసలు ఆడుకుంటున్నారు.జిల్లాలో ఆధిపత్య పోరుల వీరి గొడవలో కనిపిస్తునట్టు ప్రజలు భావిస్తున్నారు.ఈ ఆధిపత్య పోరులో గెలుపు ఎవరని వరుస్తుందో వేచి చూడాలి.

## రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించిన నాయకులు

**కడెం,మే 21, సూర్య మేజర్ న్యూస్ :**


కడెం మండలం మాసాయిపేట గ్రామంలో బుధవారం మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ చేసిన దేశ సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ చెర్మెన్ భూషణ్ ,కాంగ్రెస్ మండల అధ్యక్షులు తుమ్మల మల్లేష్ , ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు తరి శంకర్,దుర్గం రాజేష్, మండల మైనార్టీ నాయకులు మహమ్మద్ సలీం,నారాయణ ,ఎస్ కె హైమద్, రాజేశ్వర్, ఒజన్న,ఆకుల లచ్చన్న ,గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు గ్రామ ప్రజలు పలువురు పాల్గొన్నారు.



## ఖానాపూర్ లో ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి

**ఖానాపూర్ సూర్య మేజర్ న్యూస్ :**

ఖానాపూర్ పట్టణంలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతిని పురస్కరించుకుని బుధవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మార్కెట్ యార్డ్ వద్ద గల రాజీవ్ గాంధీ విగ్రహానికి పూల మాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాజీవ్ గాంధీ సేవలను కొనియాడారు భారతదేశంలో సాంకేతిక విప్లవాన్ని తీసుకొచ్చి మారుమూల ప్రాంతాల్లో టెక్నాలజీ ను చేరవేయడంలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ విశేష సేవలు అందించారన్నారు స్థానిక సంస్థల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించడంలో కీలకపాత్ర పోషించారని అన్నారు. రాజీవ్ గాంధీ ఆశయాలను సాధిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అబ్దుల్ మజీద్,మాజీ మున్సిపల్ చైర్మన్ రాజురా సత్యం,కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి షబ్బీర్ పాషా,సీనియర్ నాయకులు యూసుఫ్ ఖాన్,కడర్ల గంగ నర్సయ్య, మైనార్టీ మండల పట్టణ అధ్యక్షులు సలీం ఖాన్,షౌకత్ పాషా,కావలి సంతోష్,కిషోర్ నాయక్, జహీర్ అహ్మద్,యూత్ కాంగ్రెస్ నాయకులు సచిన్,తోట సత్యం,ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు బాణోత్ గోవింద్,లక్ష్మి పతి గౌడ్,శేషాద్రి, నయీమ్,వాసే ఖాన్,అశోక్, రాజన్న,ఎల్.రమేష్, శారు,సయ్యద్, ఆయ్యూబ్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.



# రైతులకు 166.13 కోట్ల చెల్లింపులు

### - ముగియ వచ్చిన ధాన్యం సేకరణ
### - ముగిసిన 103 కేంద్రాలు
### - రైతుల సంతోషం
### - జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్

**మంచిర్యాల,మే21,సూర్య మేజర్ న్యూస్ :**

నేటికి 345 కేంద్రాలు ప్రారంభించి, 103 వరి ధాన్యం కేంద్రాలు కొనుగోలు విజయవంతంగా ముగించుకొని, 318 కేంద్రాల ద్వారా 138114.560 టన్నుల ధాన్యం (18543) రైతుల వద్ద నుండి కొనుగోలు చేసి, 166.13 కోట్ల రూపాయలు చెల్లింపులు చేయడం జరిగిందని జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ బుధవారం తెలిపారు. 1500 మంది సిబ్బంది, హమాలీ యజ్ఞంలా చేసి నిత్యం 4000 - 8000 టన్నుల ధాన్యం ఖాంటా చేసి (358) లారీల ద్వారా



(6000 - 8000) టన్నుల ధాన్యం (68) కరీంనగర్ మిల్లులు, (110)పెద్దపల్లి మిల్లులు, (20) మంచిర్యాల మిల్లులకు ధాన్యం తరలించి రైతులు దిగుమతి వేగంగా జరుగుతున్నాయని, రైతు పండించిన ధాన్యం నష్టం పోకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలియ చేయడం జరిగింది. ప్రతి రోజు 5 నుంచి 8 కోట్ల రూపాయలు రైతులకు చెందిన బ్యాంక్ ఖాతాలో జమ చేయించడం జరుగుతున్నదని, రైతు ఆటోమెటిక్ యంత్రంతో శుభ్రం చేసి కొనుగోలు కేంద్రాలు వద్దకు ఎఫ్ఏ ప్రకారం తీసుకుని రావాలని, అకాల వర్షాలు కురస్తే కేంద్రాల్లో అందుబాటులో ఉన్న టార్పాలిన్‌లు వాడుకోవాలనీ ,ధాన్యం కొలతలు పరిక్షించి గ్రేడ్ - ఏ, కామన్ నిర్ణయంచకోవాలి, అదేవిధంగా మంచి ఫలితాలు పొందడానికి అవకాశం ఉందని గమనించాలని అన్నారు. అన్ని అడ్డంకులు అధిగమించిన అధికార గణంను అభినందించారు.

## కిరాణా షాపులో చోరీ

**నేరేడిగొండ, మే 21**

**సూర్య మేజర్ న్యూస్.**

మండలంలోని కుంటాల కే గ్రామంలో మంగళవారం రాత్రి కిరాణా షాపులో దొంగతనం జరిగింది షాపు యజమాని ఇల్లుల రాములు ఎప్పటిలాగే కిరాణా షాపు రాత్రి మూసివేసి ఇంటికి వెళ్లారు తిరిగి ఉదయం షాపుకు రాగా షాపులో దొంగతనం జరిగినట్టు తెలిపారు. కిరణ్ షాపు నుండి 14,500 దొంగలు దోచుకెళ్లినట్లు దూ ఫిర్యాదు చేశారు. ఎస్సై శ్రీకాంత్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు

# రైతులు సమీకృత వ్యవసాయం వైపు మళ్ళాలి

## - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్







**నిర్మల్ ,మే21,సూర్య మేజర్ న్యూస్ :**

రైతులు సమగ్ర సమీకృత వ్యవసాయ విధానాల వైపు అడుగులు వేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. బుధవారం ముధోల్ మండలంలోని తరోడ గ్రామంలో మహిళా రైతు అర్చియా బేగం నిర్వహిస్తున్న వ్యవసాయ క్షేత్రాన్ని ఆమె పరిశీలించారు.ఈ క్షేత్రంలో ఐకెపి, నరేగా నిధులతో రూ.2 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన కొరమీను చేపల కుంటను, అలాగే చేపల ఆహారంగా ఉపయోగించే అజోల్ల పాండ్, పశువుల పాకలు, కూరగాయల తోటలను కలెక్టర్ పరిశీలించారు. చిన్న స్థలంలో చేపల పెంపకం ద్వారా ఎక్కువ లాభాలు పొందవచ్చని తెలిపారు. తక్కువ పెట్టుబడి, తక్కువ శ్రమతో సంవత్సరానికి నాలుగు లక్షల వరకు ఆదాయం రావచ్చన్నారు. అజోల్ల, సేంద్రీయ విధానాలతో చేపల పెంపకం, కూరగాయల సాగు చేస్తున్న రైతును కలెక్టర్ అభినందించారు. ఆసక్తి ఉన్న ఇతర రైతులు కూడా ఈ క్షేత్రాన్ని సందర్శించేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ప్రోత్సాహకాలను ఉపయోగించుకుని ఎక్కువ మంది రైతులు ఈ విధానాలను అనుసరించాలన్నారు. స్వయం సహాయ సంఘాలు కోల్డ్ స్టోరేజీల ఏర్పాటు దిశగా పనిచేయాలన్నారు. ఈ సందర్భంగా పోర్టబుల్ భూసార పరీక్ష యంత్రం పనితీరును అధికారులు కలెక్టర్‌కు వివరించారు. ఈ యంత్రాల ద్వారా భూసార పరీక్షలు త్వరగా, తక్కువ ఖర్చుతో పూర్తవుతాయని తెలిపారు.ఈ క్షేత్ర సందర్శనలో ఆర్డీవో కోమల్‌రెడ్డి, డీఆర్డీవో విజయలక్ష్మి, తహసీల్దార్ శ్రీలత, ఎంపీడీవో శివకుమార్, ఇతర అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## కేసుల దర్యాప్తును సమర్థవంతంగా పూర్తి చేయాలి

### - జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్..

**ఆదిలాబాద్, మే 21, సూర్య మేజర్ న్యూస్**

సబ్ డివిజనల్ పరిధిలో దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న అండర్ ఇన్వెస్టిగేషన్ కేసులను త్వరగా పూర్తిచేసి బాధితులకు సరైన సమయంలో



న్యాయం చేకూర్చే విధంగా జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ప్రత్యేక కార్యచరణను రూపొందించారు. ఈ సందర్భంగా వాటిని అవలంబించే దిశగా బుధవారం ఉట్నూర్ సబ్ డివిజనల్ పరిధిలో ఉన్న మూడు సర్కిల్ ఆఫీసులు, 8 పోలీస్ స్టేషన్ల పరిధిలో ఉన్న అండర్ ఇన్వెస్టిగేషన్ కేసులలోని దాదాపు 200 కేసులను పరిష్కరించే దిశగా ఆదేశాలను ఇవ్వడం జరిగిందని పెండింగ్‌లో ఉన్న కేసులలో ఎం.వి.ఐ రిపోర్టులు, పి ఎం వి రిపోర్టులు, అగ్రికల్చర్ రిపోర్టులు, వేటర్నరీ రిపోర్టులను సాధ్యమైనంత త్వరగా తీసుకొని దర్యాప్తు పూర్తిచేసి పెండింగ్ కేసులు పూర్తి చేయాలని సూచించారు. బాధిత కేసులను దర్యాప్తు పూర్తి చేసి నేరస్తులకు శిక్షలు పడినప్పుడు సరైన న్యాయం చేకూరుతుందని తెలిపారు. కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ వారిగా పెండింగ్లో ఉన్న ఒక్కొక్క కేసు వివరాలను క్షుణ్ణంగా అధికారులను అడిగి తెలుసుకుని, సులువుగా పూర్తి చెసే 200 కేసులను సాధ్యమైనంతవరకు పరిష్కరించే దిశగా కృషి చేయాలని తెలిపారు. ప్రతి ఒక్క పోలీస్ స్టేషన్ అధికారికి ప్రత్యేకంగా స్పెషల్ డ్రైవ్ లో భాగంగా దర్యాప్తును పూర్తి చేయాలని ఆదేశాలను జారీ చేసారు. ఈ కార్యక్రమంలో ఉట్నూర్ ఎఎస్పీ కాజల్ సింగ్ ఐపిఎస్, సిఐ లు జి మొగిలి,రహీం పాషా, సబ్ డివిజన్ ఎస్సైలు పోలీస్ సిబ్బంది రైటర్లు తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ గాంధీ మరణం భారతదేశానికి తీరని లోటు

### - బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి

**బెల్లంపల్లి, మే 21, సూర్య మేజర్ న్యూస్:**

భారత మాజీ ప్రధానమంత్రి, భారతరత్న అవార్డు గ్రహీత స్వర్గీయ రాజీవ్ గాంధీ 34వ వర్ధంతి కార్యక్రమాన్ని బెల్లంపల్లి పట్టణ కాంగ్రెస్ కార్యాలయంలో బెల్లంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి ఆధ్వర్యంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ముచ్చర్ల మల్లయ్య సమక్షంలో రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాలు అయిన ఎస్టి సెల్, ఓబీసీ సెల్, ఎస్సీ సెల్, మహిళా కాంగ్రెస్, ఐఎన్టీయూసీ, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొనడం జరిగింది. రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా బెల్లంపల్లి ఎమ్మెల్యే వినోద్ మాట్లాడుతూ రాజీవ్ గాంధీ గత 34 సం,,రాల క్రింద ఎల్టిటిఈ ఉగ్రవాదులచే బాంబు దాడిలో దేశం కోసం కోసం ప్రాణాలు అర్పించిన రాజీవ్ గాంధీ, ఇందిర గాంధీలు దేశం కోసం ప్రాణాలు ఇచ్చి శాంతి మార్గంలో



భారతదేశాన్ని నడిపించిన చరిత్ర గాంధీ కుటుంబికులది, ఇప్పటి పాలకులు అయిన కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ఇవాళ మహిళలపై, ఆదివాసీలపై, హరిజనులపై దాడులు చేసి దేశాన్ని విచ్ఛిన్నం చేసి దేశంపై వేరే దేశాలు యుద్ధం ప్రకటించిన పాకిస్థాన్ ఉగ్రవాదులు ఇండియా పై దాడి చేసి భారత పౌరులను హతమార్చిన బీజేపీ ప్రభుత్వం దీనిని రెచ్చగొట్టే ధోరిణిలో రాజకీయ పబ్బం గడుపుకుంటున్నారు,భవిష్యత్తులో శాంతియుతంగా దేశాన్ని కాపాడాలంటే రాహుల్ గాంధీ నాయకత్వంలో కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడాలి అని అప్పుడే రాజీవ్ గాంధీ ఆశయాలను ముందుకు నడిపించిన వాళ్ళం అవుతాం అని,రాజీవ్ గాంధీ రాజకీయ జీవితం అప్పటి ప్రధాన మంత్రి ఇందిరా గాంధీ, రాజీవ్‌ను రాజకీయ జీవితంలోకి ప్రవేశపెట్టారు. జూన్ 1981లో ఆయన లోక్‌సభ జాతీయ పార్లమెంటు దిగువ సభ ఉప ఎన్నికల్లో ఎన్నికయ్యారు మరియు అదే నెలలో ఇండియన్ యూత్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం జాతీయ కార్యవర్గ సభ్యుడయ్యారు. రాజీవ్ గాంధీ సద్భావన యొక్క ఇతివృత్తం ఐక్యతను పెంపొందించడం,జాతీయ సమైక్యత స్ఫూర్తిని పెంపొందించడం మరియు వివిధ మతాలు, భాషలు ,ప్రాంతాలలో మత సామరస్యాన్ని బలోపేతం చేయడం కోసం కృషి చేశారు. 1991 మే నెలలో తమిళనాడులో పార్లమెంట్ ఎన్నికలకు రాజీవ్ గాంధీ ప్రచారం చేస్తుండగా ఎల్టిటిఈ తో సంబంధం ఉన్న ఒక మహిళ తీసుకెళ్లిన పూల బుట్టలో దాచిపెట్టిన బాంబు దాడిలో రాజీవ్ గాంధీతో పాటు మరో 16 మంది మరణించారు. 1998లో కోర్టు రాజీవ్ గాంధీని హత్య చేయడానికి కుట్ర పన్నిన కేసులో 26 మందిని దోషులుగా నిర్ధారించింది.శ్రీలంకకు చెందిన తమిళ ఉగ్రవాదులు ,వారి భారతీయ మిత్రదేశాలతో కూడిన కుట్రదారులు రాజీవ్ గాంధీపై ప్రతీకారం తీర్చుకోవాలని ప్రయత్నించారు. ఎందుకంటే 1987లో శాంతి ఒప్పందాన్ని అమలు చేయడంలో కృషి చేసిన ఆయన శ్రీలంకకు పంపిన భారత దళాలు తమిళ వేర్పాటువాద గెరిల్లాలతో పోరాడాయి, రాజీవ్ గాంధీ మరణం భారతదేశానికి తీరని లోటు అని అన్నారు.

### అనర్హులకు సెటర్స్

# కేటాయించడం అన్యాయం

### - జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే స్పందించాలి

### - మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల సుదర్శన్ డిమాండ్

**బెల్లంపల్లి, మే 21, సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లి కూరగాయల మార్కెట్ కాంప్లెక్స్‌లో అర్హులకు కేటాయించాల్సిన షాపింగ్ సెటర్లను అధికారులు అనర్హులకు కేటాయించడం అన్యాయమని మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల సుదర్శన్ పేర్కొన్నారు. బుదవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎప్పుడు మార్కెట్ లో




కూరగాయల వ్యాపారం చేయని వారికి కూరగాయల మార్కెట్ షాపింగ్ కాంప్లెక్స్ లో షాపింగ్ సెటర్స్ కేటాయించారని ఆయన ఆరోపించారు. మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ జక్కుల శ్వేత, సోదరి మణి గంధం సౌజన్య, మాజీ కౌన్సిలర్ లు కొమ్ముల సురేష్ భార్య కొమ్ము ల మౌనిక, రాములు నాయక్ కొడుకు శివరామ్ నాయక్, బంధువు అజ్మీర దేవీ బాయి, మహిళా కాంగ్రెస్ నేత పోచం పల్లి యశోదలకు సెటర్స్ కేటాయించడం అన్యాయమన్నారు. ఎంతో మంది అర్హులైన వారు ఉన్నప్పటికీ వారికి షాపింగ్ సెటర్స్ కేటాయించకుండా రాజకీయ పలుకుబడి గల వారికి కూరగాయల వ్యాపారం చేయని వారికి ఎలా కేటాయించారో ఎమ్మెల్యే గడ్డం వినోద్, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ లు సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. షాపింగ్ సెటర్స్ కేటాయింపులో లక్షల రూపాయలు చేతులు మారాయని వీటి కేటాయింపులో అవినీతి అక్రమాలు జరిగాయన్నారు. జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యేలు ఈవిషయం లోస్పంచించి అనర్హులకు కేటాయించిన షాపింగ్ సెటర్ ల నుంచి వారి పేర్లు తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య ఆధ్వర్యంలో కూరగాయల మార్కెట్ కాంప్లెక్స్ కు దాదాపు 7 కోట్ల రూపాయలు మంజూరు చేయించారని ఆయన తెలిపారు. ఆయన కృషి తోనే కూరగాయల మార్కెట్ షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించగా ఆడంబరంగా కాంగ్రెస్ వాదులు ప్రారంభించి వారేదో అంతా చేసినట్లు గొప్పలు చెప్పుకోవడం సిగ్గుచేటు అన్నారు. అనర్హులైన వారి పేర్లను తొలగించి అర్హులైన వారికి షెటర్స్ ఇవ్వాలని లేనియెడల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ఎదుట నిరవధిక ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్సీ జిల్లా అధ్యక్షుడు బడికల శ్రావణ్, బీఆర్ఎస్ యూత్ టౌన్ ప్రెసిడెంట్ సబ్బని అరుణ్ కుమార్, నాయకులు మద్దెల గోపి, పైడి మల్ల చంద్ర శేఖర్, దాగం చరణ్, ఆడెపు అరుణ్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యానికి గురైన గల్ఫ్ కార్మికునికి ఆర్థిక సాయం అందజేత

**జన్నారం, మే 21, సూర్య మేజర్ న్యూస్ :**

బతుకుదెరువు కోసం సౌదీ అరేబియాకు వెళ్లి అనారోగ్యానికి గురై స్వదేశానికి వచ్చి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న జన్నారం మండలం రాంపూర్ గ్రామానికి చెందిన దేవి ప్రభాకర్ కు రాంపూర్ కమిటీ ఆధ్వర్యంలో 22 వేల ఆరువందల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సంగం వ్యవస్థాపక అధ్యక్షులు కల్లెడ భూమయ్య మాట్లాడుతూ ఎనకా ముందు గుంటెడు భూమి లేక ఆస్పత్రిలో చేరి అనేక రకాలుగా ఇబ్బందులు పడుతున్న ప్రభాకర్కు తమ వంతు సహాయం అందజేయడం జరిగిందన్నారు. ఆపదలో ఉన్న వారిని సాధ్యమైనంతవరకు ఆదుకోవడం జరుగుతుందని అన్నారు. ఆర్థిక సాయం అందజేసిన వారిలో రాంపూర్ గ్రామ కమిటీ అధ్యక్షులు లింగాల వెంకటేష్, కార్యదర్శి గజ్జల ఇశ్రాయిల్, కల్లెడ లచ్చన్న, వెల్పుల రాజు తదితరులు ఉన్నారు.

## శ్రీనివాస్ యాదవ్ కి పెళ్లి కానుకను అందించిన బొజ్జు పటేల్

**కడెం,మే 20,సూర్య మెజర్ న్యూస్ :**

కడెం మండలం అంబారిపేట గ్రామానికి చెందిన కడెం మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రెంకల శ్రీనివాస్ యాదవ్ వివాహం సందర్భంగా వారి నివాసానికి కడెం కాంగ్రెస్ నాయకులు హాజరై శు భాకాంక్షలు తెలిపారు. ఇట్టి వివాహానికి ఎమ్మెల్యే బొజ్జు పటేల్ 10,000 రూపాయలను పెళ్లి కానుకగా శ్రీనివాస్ యాదవ్ కి కాంగ్రెస్ నాయకులు అందించారు. ఇందులో మార్కెట్ కమిటీ చైర్మన్ పడిగేల భూషణ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు సతీష్ రెడ్డి, మండల అధ్యక్షులు మల్లేష్ యాదవ్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు శంకర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ యాదగిరి , మండల నాయకులు ముస్కు రాజు, సలీం, కృష్ణ, రమేష్, వెంకటి రాజేశ్వర్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు అగరవత్తుల శిక్షణ తరగతులు

**కడెం సూర్య మేజర్ న్యూస్ :**

యాక్సెంచర్ , ఈడిఐఐ ఆధ్వర్యంలో బుధవారం రోజున అల్లంపల్లి గ్రామంలో అగర్బత్తి తయారీ శిక్షణ తీసుకుని అభ్యర్థులను ఎంపిక చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఈడిఐఐ మాస్టర్ ట్రేట్మనర్ భూక్య దేవేందర్ నాయక్ మాట్లాడుతూ,ఆసక్తి నైపుణ్యం కలిగిన మహిళలను ఎన్నుకోవడం జరిగిందని,ఈ అవకాశాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నెలరోజులపాటు శిక్షణ తరగతులు ఉంటాయని,తీరి,ప్రాక్టికల్ 2 ఉంటాయని చెప్పారు. అగరబత్తులు తయారు చేయడం ద్వారా మంచి జీవనోపాధి పొందవచ్చు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హైటికోన్ ప్రోగ్రాం ఆఫీసర్ రాజేశ్వర్, వివోఏ శైలజ ,ఈడిఐఐ ప్రోగ్రాం కోఆర్డినేటర్ రవి ,అలేఖ్య , మహిళలు పాల్గొన్నారు.

# అకాల వర్షం అన్నదాతకు అపార నష్టం

**సారంగాపూర్, మే 22, సూర్య మేజర్ న్యూస్:**
మండలంలోని మలక్ చించోలి,వంజర్, వైకుంఠాపూర్,బీరవెల్లి,జావులి, జామ్, స్వర్ణ, కౌట్ల (బి ), ఆలూర్,తదితర గ్రామాలలో బుధవారం రోజు ఉదయం కురిసిన అకాల వర్షంతో రైతన్న లు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.పలు కొనుగోలు కేంద్రాలలో పోసిన ధాన్యాన్ని



కాపాడుకునేందుకు రైతులు అష్ట కష్టాలు పడుతున్నారు.ఉదయం నుంచి వర్షం మొదలు కావడంతో వర్షం నుండి రక్షించుకునేందుకు టార్పాలిన్ కవర్ లను పంట కుప్పలపై కప్పుతున్నారు.మరోవైపు కోత కు వచ్చిన పంటను కూడా కోసేందుకు తీవ్ర ఇక్కట్లను ఎదుర్కోవాల్సి వస్తుంది.వర్ష ప్రభావంతో వరి కోత మిషన్లు మూడు నుంచి నాలుగు రోజుల వరకు నడిచే పరిస్థితి లేదు. ఆరుగాలం శ్రమించిన పంట చేతికొచ్చే సమయంలో అకాల వర్షాలు కురుస్తుండడంతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు.కొన్ని కొనుగోలు కేంద్రాలలో హమాలీలు,లారీల కొరతతో కొనుగోలు చేయడంలో ఆలస్యం అవుతుందని అధికారులు తక్షణ చర్యలు తీసుకొని కొనుగోలు వేగవంతం చేయాలని రైతన్నలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## ఆర్టీసీ డిపోను సందర్శించిన
## ఇంచార్జ్ ఆర్.ఎం. డిప్యూటి ఆర్.ఎం

**నిర్మల్ మే 21, సూర్య మేజర్ న్యూస్.**
ఆర్టీసీ నిర్మల్ డిపోను ఆదిలాబాద్ రీజియన్ ఇంచార్జ్ ఆర్.ఎం.ప్రణీత్,డిప్యూటీ ఆర్.ఎం.ఓ శ్రీహర్ష ఆకస్మికంగా తనికి చేపట్టారు. డిపో కు నూతనంగా వచ్చిన ఇంచార్జ్ ఆర్.ఎం.ప్రణీత్ ను డిప్యూటీ ఆర్.ఎం ఓ శ్రీ హర్షను డిపోమేనేజర్ కే పండరి స్వాగతం పలికి సన్మానించారు. ఆదాయ వ్యయంల గురించి ఆరా




తీశారు.కండక్టర్,డ్రైవర్ల పనితీరును పరిశీలించారు.పలు ఫైళ్లను తనికి చేశారు.పెళ్లిళ్లకు శుభాకార్యలు ఎక్కువ ఉండడం వల్ల బస్సులు ప్రయాణికులకు అనుగుణంగా సమయ పాలనతో నడపాలని సూచించారు.పెళ్లిళ్లకు శుభాకార్యాలకు అద్దెప్రాతిపదికన బస్సులు ఇవ్వాలని సూచించారు. ఇప్పటి వరకు ఆదిలాబాద్ రీజియన్ లోనే మొదటి స్థానములో ఈ డిపో ఉంది.ఇకముందు రాష్ట్రములోనే మొదటి స్థానములో ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమములో డిపోమేనేజర్ కే పండరి, అసిస్టెంట్ మేనేజర్ ఐ. రాజశేఖర్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## జైపూర్ ఆర్ఐ పై అసత్య ప్రచారం చేసిన వారిపై కఠిన చర్యలు చేపట్టాలి

– టీఎన్జీవోఎస్ అధ్యక్షుడు గడియారం శ్రీహరి

**జైపూర్ మే 21 సూర్య మేజర్ న్యూస్**
జైపూర్ మండలంలో రెవెన్యూ ఇన్సెక్టర్ గా విధులు నిర్వర్తిస్తున్న తిరుపతి పై ప్రెస్ మీట్ నిర్వహించి అకారణంగా అసత్య,నిరాధార ఆరోపణలు చేసిన మాదిగ హక్కుల దండోరా




నాయకులు చేసిన వ్యాఖ్యలను తెలంగాణ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం వారు ఖండించడం జరిగింది. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఆర్ఐ తిరుపతి పై అనవసరంగా కొందరు ఆరోపణలు చేస్తున్నారని, ఇవన్నీ నిరాధారమైనవని కేవలం కక్ష్య పూర్వకంగా చేసినవని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ బుధవారం జైపూర్ ఏసిపి కార్యాలయంలో పిర్యాదు సమర్పించడం జరిగింది.మంచిర్యాల జిల్లా టిఎన్జీవోస్ అధ్యక్షుడు గడియారం శ్రీహరి , సెక్రెటరీ రామ్మోహన్ ఆదేశాలతో ఈ కార్యక్రమంలో టీఎన్జీవోఎస్ మందమర్రి యూనిట్ అధ్యక్షులు ఏ.సుమన్,కార్యదర్శి సిహెచ్.సతీష్ ,సభ్యులు రవిచందర్, శ్రీనివాస్, లోకుల ప్రశాంత్,అరెల్లి సత్యనారాయణ,పి.సురేష్, బాణాల ఉదయ్ కుమార్,స్వామి,అపర్ణాదేవి, కళాశిల్ప,రజిత,విజయ్, తిరుపతి, రాజన్న తదితరులు పాల్గొన్నారు.

# గుబులు రేపుతున్న సిబిల్

**లక్షెట్టిపేట, మే 21, సూర్య మేజర్ న్యూస్:**
రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిరుద్యోగ యువత కోసం చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకం పై గ్రామీణ యువకులు ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. ఈ పథకం క్రింద ఎంపికయ్యే లబ్ధిదారులకు ప్రభుత్వం సబ్సిడీతో కూడిన ఆర్థిక సహాయం చేసేందుకు సిద్ధమయ్యింది. రూ. లక్ష నుండి రూ.4లక్షల వరకు ఆర్థిక సహాయం చేస్తామని ప్రభుత్వం ప్రకటించడంతో నిరుద్యోగ యువకులు పెద్ద ఎత్తున దరఖాస్తులు ఆన్లైన్ లో చేసుకున్నారు. ప్రస్తుతం లబ్దిదారుల ఎంపిక కోసం క్షేత్రస్థాయిలో సమావేశాలు జరుగుతున్నాయి. లబ్దిదారుల ఎంపికకు వారి సిబిల్ స్కోర్ ను ప్రమాణికంగా తీసుకుంటామని అధికారులు చెప్పడంతో గందర గోళం నెలకొంది. మరోవైపు సిబిల్ స్కోర్ ప్రమాణికమనేది తప్పుడు ప్రచారంగా ప్రభుత్వం పేర్కొంటుంది. యువ వికాసం కింద ఎంపికయ్యే లబ్ధిదారులకు రాయితీతో కూడిన ఆర్థిక సహాయం చేస్తామని ప్రభుత్వం ప్రకటించడంతో నిరుద్యోగ యువత ఎదురుచూస్తున్నారు. బ్యాంకర్లతో కలిసి ఈ పథకంను చేపడుతున్నారు. బ్యాంకర్ల వద్ద ప్రభుత్వం రాయితీ రుణం జమచేస్తుంది. అయితే లబ్దిదారుల వాటాను బ్యాంకర్లు రుణంగా అందచేస్తారు. రాయితీ శాతం ఎక్కువగా ఉండడంతో రాజీవ్ యువవికాసం కింద లబ్ధిపొందడానికి నిరుద్యోగ యువకులు పెద్ద ఎత్తున దరఖాస్తు చేసుకున్న ఈ పథకం అమలుకు పూర్తిస్థాయిలో మార్గదర్శ కాలు జారీ చేయలేదు. ముందుగా లబ్దిదారుల ఎంపికకు మండల పరిషత్ అధికారులు, బ్యాంకర్లు లబ్ధిదారులతో సమావేశమవుతున్నారు. ఈ సందర్భంగా అధికారులు చేస్తున్న ప్రకటనలు దరఖాస్తు చేసుకున్న యువతను గందరగోళానికి గురిచేస్తున్నాయి. సిబిల్ స్కోర్ ఆధారంగానే లబ్దిదారుల ఎంపిక ఉంటుందని అధికారులు చెప్పడం గమనార్హం. సిబిల్ స్కోర్ అనేది గతంలో బ్యాంకర్ల నుంచి రుణం తీసుకునే సకాలం లో చెల్లిస్తే మంచి స్కోర్ లభిస్తుంది. రుణం చెల్లింపులో జాప్యం జరిగినా చెల్లింపులు ఆగిపోయినా అలాంటి వ్యక్తుల సిబిల్ స్కోర్ తగ్గుతుంది. సిబిల్ సరిగ్గాలేని వ్యక్తులకు బ్యాంకులు రుణాలు ఇవ్వరని ప్రభుత్వం అమలు చేస్తున్న రాజీవ్ యువ వికాసం పథకానికి సిబిల్ స్కోర్ను ప్రమాణికంగా తీసుకోవడం చర్చనీయాంశంగా మారింది. గతంలో వివిధ కార్పోరేషన్ల కింద రుణాలు తీసుకున్న వ్యక్తులను రాజీవ్ యువ వికాసం కింద ఎంపిక చేయరాదని నిర్ణయించింది. అటు సిబిల్ స్కోర్ను నిర్ధారించేందుకు ఇటు గతంలో కార్పోరేషన్ల ద్వారా లబ్దిపొందిన వారిని గుర్తించేందుకు లబ్దిదారుల నుంచి ఆధార్ కార్డుతో పాటు పాన్ కార్డులను అధికారులు సేకరిస్తున్నారు. సిబిల్ స్కోర్ పై జరుగుతున్న ప్రచారం మాత్రం అదంతా తప్పుడు ప్రచారం అంటూ కొట్టిపారేస్తు న్నారు. లబ్దిదారుల ఎంపికను ఏలా చేయనున్నారో వేచి చూడాల్సిందే.








## సీబిల్ ప్రామాణికం కావద్దు

రేగుంట ప్రసాద్, దరఖాస్తుదారుడు, లక్షెట్టిపేట సీబిల్ స్కోర్ ప్రభుత్వం ప్రామాణికం కాదంటున్న అధికారులు అదే తరహాలో సీబిల్ స్కోర్ పరిశీలన ప్రక్రియ చేపట్టారు. ప్రభుత్వం చెప్పేది ఒకటి చేసేది మరొకటి అన్నట్టుగా కాకుండా చొరవ తీసుకొని అధికారులను ఆదేశిస్తే గానీ నిరుద్యోగులకు యువ వికాసం చేరదు. సీబిల్ కు అనుసంధానం చేయడం అన్యాయం, మోత్కూరి నారాయణ గౌడ్, బి ఎస్పీ నియోజకవర్గ అధ్యక్షుడు. రాజీవ్ యువ వికాసం పథకానికి సీబిల్ ను అనుసంధానం చేయడం అన్యాయం.రూ.లక్ష నుండి రూ.4లక్షల వరకు సబ్సిడీతో కూడిన ఆర్థిక సహాయం చేస్తామని ప్రభుత్వం ప్రకటించడంతో నిరుద్యోగ యువకులు పెద్ద ఎత్తున దరఖాస్తులు ఆన్లైన్ లో చేసుకున్నారు. నిరుద్యోగులకు ఆదుకోవలసిన ప్రభుత్వమే ఆంక్షలు విధించడం వెనుక ప్రభుత్వ వైఖరిని మార్చుకొని, సీబిల్ ప్రామాణికం కాకుండా అర్హులైన లబ్ధిదారులకు పథకం అందేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలి.

# ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు

**జన్నారం, మే 21, సూర్య మేజర్ న్యూస్ :**
మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ రాజీవ్ గాంధీ 34వ వర్ధంతి వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా జరుపుకున్నారు. రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలు వేసి నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షులు ముజాఫర్ అలీ ఖాన్ మాట్లాడుతూ రాజీవ్ గాంధీ దేశానికి చేసిన సేవలు ఎనలేనివని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మేకల మాణిక్యం, జిల్లా మండల కాంగ్రెస్ నాయకులు మూల భాస్కర్ గౌడ్, దాముఖ కరుణాకర్, అజ్మీర నందు నాయక్, దుమ్మల రమేష్, సోహిల్లా, అజ్మత్ ఖాన్, కంప సుధీర్, మౌలానా తదితరులు పాల్గొన్నారు.

**ఖానాపూర్ లో**

ఖానాపూర్ పట్టణంలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతిని పురస్కరించుకుని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం మార్కెట్ యార్డ్ వద్ద గల రాజీవ్ గాంధీ విగ్రహానికి పూల మాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాజీవ్ గాంధీ సేవలను కొనియాడారు భారతదేశంలో సాంకేతిక విప్లవాన్ని తీసుకొచ్చి మారుమూల ప్రాంతాల్లో టెక్నాలజీ ను చేరవేయడంలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ విశేష సేవలు అందించారన్నారు స్థానిక సంస్థల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించడంలో కీలకపాత్ర పోషించారని అన్నారు. రాజీవ్ గాంధీ ఆశయాలను సాధిస్తామని అన్నారు . ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అబ్దుల్ మజీద్,మాజీ మున్సిపల్ చైర్మన్ రాజురా సత్యం,కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి షబ్బీర్ పాషా,సీనియర్ నాయకులు యూసుఫ్ ఖాన్,కడర్ల గంగ నర్సయ్య, మైనార్టీ మండల పట్టణ అధ్యక్షులు సలీం ఖాన్,షౌకత్ పాషా,కావలి సంతోష్,కిషోర్ నాయక్, జహీర్ అహ్మద్,యూత్ కాంగ్రెస్ నాయకులు సచిన్,తోట సత్యం,ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు బాణోత్ గోవింద్,లక్ష్మి పతి గౌడ్,శేషాద్రి, నయీమ్,వాసే ఖాన్,,అశోక్,గూడాల రాజన్న, ఎల్.రమేష్, శారు,సయ్యద్, ఆయ్యుబ్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# రాయితీ పై పచ్చిరొట్ట విత్తనాలు

**లక్షెట్టిపేట, మే 21, సూర్య మేజర్ న్యూస్:**
మండలంలోని జెండా వెంకటాపూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో జనము విత్తనాలు 200 క్వింటలు అందుబాటులో ఉంచడం జరిగిందని మండల వ్యవసాయ అధికారి శ్రీకాంత్ బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జనము విత్తనాలు 40 కిలోల బ్యాగు ధర రూ. 5202 దీనిని 50 శాతం రాయితీపై అందజేయడం జరుగుతుందని తెలిపారు. విత్తనాలు కావలసిన రైతులు ఈనెల 22 నుండి వ్యవసాయ విస్తరణ అధికారికి ఆధార్, పట్టా పాస్ బుక్ జిరాక్స్ తో సంప్రదించి రాయి తిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.



## ప్రజల సమస్యలు తీరుస్తున్న - మండల అభివృద్ధి అధికారి

**కాగజ్నగర్ ,మే 21, సూర్య మేజర్ న్యూస్:** కాగజ్ నగర్ మండలములోని బురుదగూడ గ్రామ పంచాయతీ పరిధిలోని షన్ముక హాస్పిటల్ నుండి షౌచాలయ వ్యర్థం నీరు చాలా కాలం నుండి ఆర్&బి రోడ్డు మీదుగా ప్రవహించి చుట్టు పక్కల వాతావరణం కలుషితం కావడం గమనించిన కాగజ్నగర్ ఎంపీడీవో కోట ప్రసాద్ గత మూడు రోజుల క్రితం యాజమాన్యంకు కార్యదర్శి ద్వారా నోటీసు జారీ చేయించారు. బుధవారం హాస్పిటల్ నుండి బంధన్ ఫంక్షన్ హాలు మలుపు రోడ్డు వద్ద గల కల్వర్టు వరకు కచ్చా డ్రైనేజీ తవ్వించి పైపులు వేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్యదర్శి స్వప్న, పంచాయతీ సిబ్బంది ఉన్నారు.



